క్లుప్తంగా

ఓపెన్ స్కూల్‌లో దరఖాస్తుల ఆహ్వానం

కనగల్: ఓపెన్ స్కూల్ వాల్‌పోస్టర్‌ను ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఎంపీడీఓ కే.సుమలత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ కారణాలతో మధ్యలోనే బడి మానేసినవారు ఓపెన్ స్కూల్ ద్వారా పదో తరగతి, ఇంటర్మీడియట్ కోర్సులు పూర్తి చేయవచ్చన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ పి.స్రుజన కుమారి, అసిస్టెంట్ కోఆర్డినేటర్ జానయ్య, ఉపాధ్యాయులు కరుణాకర్, రాజు, సీఆర్పీ పగిడిపాటి ప్రవీణ్ పాల్గొన్నారు.

బ్యాగుల పంపిణీ

రామగిరి(నల్లగొండ): మండలంలో దోమలపల్లి ప్రాథమిక పాఠశాలలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు బ్యాగులు, నోట్‌బుక్స్ ఇతర సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సేవాసమితి కన్వీనర్ పి.విశ్వేశ్వర్, డా.జయప్రకాశ్‌రెడ్డి, నరసింహ, జగదీష్, తుకారం, సురేష్ పాల్గొన్నారు.

సరంపేట ప్రాథమికోన్నత పాఠశాలలో..

మర్రిగూడ : మండలంలోని సరంపేట ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 55 మంది విద్యార్థులకు బుధవారం వెటర్నరీ అసిస్టెంట్ ఎల్లేష్ టై, బెల్టులను అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బి.శంకర్, ఉపాధ్యాయులు సీహెచ్.పుల్లయ్య, ఎస్.రమేష్, జి.అశోక్ పాల్గొన్నారు.

మండల కన్వీనర్‌గా సునీత

నాంపల్లి: సీఐటీయూ మండల కన్వీనర్‌గా ఏదుల్ల సునీత నియమితులయ్యారు. నాంపల్లిలో బుధవారం జరిగిన సీఐటీయూ మండల జనరల్ బాడీ సమావేశంలో మండల కన్వీనర్‌గా సునితను సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ నియమించారు.

ఆలయ ధర్మకర్త కన్నుమూత


కిషన్‌రావు(ఫైల్)

నకిరేకల్ : మండలంలోని పాలెం గ్రామంలో గల పురాతన శ్రీ లక్ష్మీనర్సింహ స్వామి ఆలయ ధర్మకర్త గుండమరాజు కిషన్‌రావు (75) అనారోగ్యంతో బుధవారం తుదిశ్వాస విడిచారు. పాలెంలోని పురాతన లక్ష్మీనర్సింహ్మా స్వామి ఆలయ ధర్మకర్తగా సుదీర్ఘకాలం కొనసాగి ఆలయ పునర్‌నిర్మాణానికి బాటలు వేశారు. కిషన్‌రావుకు నలుగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని ఆయన నివాసంలో కిషన్‌రావు మృతదేహన్ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సైకిళ్ల పంపిణీ



సైకిళ్లు అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నల్లగొండ: పట్టణంలోని లయన్స్ క్లబ్ భవన్‌లో బుధవారం లయన్స్ క్లబ్ 320 పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్, గ్లోబల్ సర్వీస్ టీం కోఆర్డినేటర్ పీఎంజే లయన్ తీగల మోహన్‌రావు, ఆయన సతీమణి ప్రమీల విద్యార్థినులకు సైకిళ్లు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నల్లగొండ సమీపంలోని కాశివారిగూడెం గ్రామం నుంచి 5 కిలోమీటర్లు ప్రయాణించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులైన షేక్ చాంద్‌బీ, షేక్ మదీనాకు సైకిళ్లు అందజేశామన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ నోబెల్ అధ్యక్షుడు తంతెనపల్లి సైదులు, బుర్రి కృష్ణశేఖర్, యాస వెంకట్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు ఎస్ నాగిరెడ్డి పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం


చిట్యాల : రక్తదాన శిబిరంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

నకిరేకల్ : ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా నకిరేకల్ పట్టణంలో బీజేపీ జిల్లా కార్యదర్శి పబ్బు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల, పట్టణ అధ్యక్షులు బుడిగె సైదులు, గర్రె మరళీమోహన్, నాయకులు యానాల శ్రీనివాస్‌రెడ్డి, బుడిగె సైదులు, పాల్గొన్నారు.

చిట్యాల: ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం చిట్యాలలో మున్సిపాలిటీ అధ్యక్షుడు గుండాల నరేష్‌గౌడ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మైల నర్సింహ, నకిరేకంటి మొగులయ్య, పాల్వాయి భాస్కర్‌రావు, మాస శ్రీనివాస్, కన్నెబోయిన మహాలింగం పాల్గొన్నారు.

కట్టంగూర్ : ప్రధాన మంత్రి నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా బుధవారం మండలంలోని అయిటిపాముల గ్రామంలో జై భారత్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 100 మంది మహిళలకు ట్రస్ట్ చైర్మన్ గోలి ప్రభాకర్ చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రవికుమార్, గోలి మహేశ్వరి, గీత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

ప్రజాపాలన దినోత్సవాన్ని బుధవారం నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, ఇతర సంస్థల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరుల చిత్రపటాలకు ప్రజాప్రతినిధులు,అధికారులు, పూలమాలలు వేసి నివాళులర్పించారు.

– సాక్షి నెట్‌వర్క్


నల్లగొండ: జాతీయ జెండాకు వందనం చేస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి


నకిరేకల్ : జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం


జెండా ఆవిష్కరిస్తున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్


కేతేపల్లి : తుంగతుర్తి జెడ్పీహెచ్చ్‌ఎస్‌లో..


గట్టుప్పల్ : పోలీస్‌స్టేషన్‌లో ..


కేతేపల్లి : ఎంపీడీఓ కార్యాలయం ఎదుట..


చండూరు : ప్రజా పాలన వేడుకల్లో పాల్గొన్న ఆర్డీఓ శ్రీదేవి తదితరులు


మునుగోడు: తహసీల్దార్ కార్యాలయం ఎదుట..


చిట్యాల : మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో..


నార్కట్‌పల్లి : తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో..


తిప్పర్తి : జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ రామకృష్ణ


కట్టంగూర్ : జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ పుష్పలత

అంగన్‌వాడీ సిబ్బందికి శిక్షణ

నకిరేకల్ : శిశు సంక్షేమ శాఖ ద్వారా అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి అంగన్‌వాడీ సిబ్బందికి సూచించారు. బుధవారం నకిరేకల్‌లో నియోజకవర్గ స్థాయిలో అంగన్‌వాడీ సిబ్బందికి నిర్వహిస్తున్న రెండోరోజు శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. జిల్లా కోఆర్డినేటర్ హరిత, ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి అస్రా అంజుమ్, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

జాతీయ సమైక్యత దినోత్సవం

నాంపల్లి: సుంకిశాల గ్రామంలో బుధవారం బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో జాతీయ సమైక్య దినోత్సవం నిర్వహించారు. గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు మాద లచ్చయ్య, అందుగుల వెంకటయ్య, ఎడమ మల్లేష్‌యాదవ్, కలకొండ వెంకటయ్య, బుడిగపాక లక్ష్మయ్య, కలకొండ బాబు పాల్గొన్నారు.

డివిజన్ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక


డివిజన్ స్థాయికి ఎంపికైన విద్యార్థులు

చిట్యాల: పట్టణంలోని ఆక్స్‌ఫోర్డ్ స్కూల్‌కు చెందిన తొమ్మిది మంది విద్యార్థులు నల్లగొండ డివిజన్ స్థాయిలో జరిగిన స్కూల్ గేమ్స్ క్రీడాపోటీలకు ఎంపికై నట్లు ఆ స్కూల్ ప్రిన్సిపాల్ పెద్ది నరేందర్ బుధవారం తెలిపారు. కబడ్డీ అండర్–17 బాలికల విభాగంలో చేకూరి శ్రావ్య, నమ్రత, అండర్–14 బాలికల విభాగంలో బత్తుల నిహారిక, ఐశ్వర్య, వర్షిత, అండర్–17 బాలుర విభాగంలో పొట్లపల్లి మణికంఠ, షేక్ రహీద్, అన్వర్‌లు ఎంపికయ్యారు. వాలీబాల్ అండర్–14 బాలుర విభాగంలో గుండెబోయిన సాయి ప్రణీత్ ఎంపికయ్యాడు. విద్యార్థులను పాఠశాల అధ్యాపకులు అభినందించారు.

విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి

● మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి


నల్లగొండ టౌన్ : విశ్వకర్మ పూజలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ టౌన్ : విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తామని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం విశ్వకర్మ భగవాన్ జయంతిని పురస్కరించుకుని నల్లగొండ పట్టణంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించి విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంలో ఆయన పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులకు తన సహకారం ఉంటుందన్నారు. విశ్వకర్మ యజ్ఞ నిర్వాహక కమిటీ అధ్యక్షుడు కూరెళ్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కాసోజు శంకరాచారి, కమిటీ గౌరవాధ్యక్షుడు కాసోజు విశ్వనాథం, కోశాధికారి రాగిఫణి విష్ణుమూర్తి, విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు కొల్లోజు సత్యనారాయణ, స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షుడు రాచకొండ గిరి, కూరెళ్ల రమణాచారి, చక్రహరి రామరాజు, చొల్లేటి ప్రభాకర్, నామోజు లింగాచారి, కన్నెకంటి సత్యనారాయణ, విశ్వనాథుల రవి, అనుముల రత్నాచారి, పి.వెంకటాచారి, జంగాచారి, రమేష్, పుల్లయ్యచారి, వెంకటరత్నాచారి, మదనాచారి, హరిప్రసాద్, మురళి, బ్రహ్మచారి, కొండయ్య, యాదగిరి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

నకిరేకల్ పట్టణంలో..

నకిరేకల్ : విశ్వకర్మ జయంతిని నకిరేకల్ పట్టణంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా విశ్వకర్మ చిత్రపటానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ పూజలు చేశారు. కార్యక్రమంలో శ్రీరామోజు వెంకన్నచారి, మిథున్, గిరి, రాజశేఖర్, సతీష్, మహేష్, సురేష్ వంటెపాక నక్షత్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ భగవాన్ పూజలు

నార్కట్‌పల్లి: మండల కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానం ప్రాంగణంలో బుధవారం విశ్వకర్మ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు ఉత్తరపల్లి అనంతాచార్యులు ఆధ్వర్యంలో పంచామృతాభిషేకాలు, నూతన పట్టువస్త్రాల అలంకరణ, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో దేవస్థానం వ్యవస్థాపకుడు పెందోట సోమయ్య, నార్కట్‌పల్లి ఏఎస్ఐ యాదగిరి, గడగోసు సత్యనారాయణ, గడ్డం సత్తయ్య, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

శాలిగౌరారం: ఆర్థిక అక్షరాస్యతపై ప్రతిఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని ఎస్‌బీఐ ఫైనాన్స్ ఇంక్లూషన్ మేనేజర్ లింగారెడ్డి అన్నారు. శాలిగౌరారం ఎస్‌బీఐ బ్రాంచ్ ఆధ్వర్యంలో మండలంలోని గురుజాల గ్రామంలో బుధవారం బ్యాంకు ఖాతాదారులకు ఆర్థిక అక్షరాస్యతపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ వెంకటరవి, పేపాయింట్స్ ప్రతినిధి నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

సామాన్యుల చైతన్యానికి ప్రతీక సాయుధ పోరాటం

నకిరేకల్ : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సామాన్యుల చైతన్యానికి ప్రతీక అని చరిత్రకారుడు డాక్టర్ సూర్యకుమార్ అన్నారు. నకిరేకల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం చరిత్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా సాయుధ పోరాట జ్ఞాపకాలపై విద్యార్థులకు ఆల్బమ్ తయారీ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ బెల్లి యాదయ్య, వైస్ ప్రిన్సిపాల్ నాగు, అధ్యాపకులు శ్రీనివాస్, హరిత, మధుసూదన్‌రెడ్డి, శంకర్, నర్సింహాచారి, శివశంకర్, రవీందర్, ఉపేందర్, సుభాషిణి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి

● నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం


నార్కట్‌పల్లి : అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నార్కట్‌పల్లి : కాంగ్రెస్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి జరుగుతోందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా నార్కట్‌పల్లిలోని వివిధ కాలనీల్లో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. అదేవిధంగా మండలంలోని చిప్పలపల్లి గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ ఉమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య, బండ సాగర్‌రెడ్డి, వడ్డే భూపాల్ రెడ్డి, దూదిమెట్ల సత్తయ్య, పాశం శ్రీనివాస్‌రెడ్డి, జేరిపోతుల భరత్, అచ్చాలు, మట్టిపల్లి శీను, రాజు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం

చిట్యాల: నకిరేకల్ నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. చిట్యాల మండలంలోని ఏపూరు గ్రామంలో ధాన్ ఫౌండేషన్ సహకారంతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. అంతకుముందు సుంకెనపల్లి గ్రామంలో అంగన్‌వాడీ భవనం, సీసీ రోడ్ల నిర్మాణం, చిన్నకాపర్తి గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ భవన నిర్మాణం, అంగన్‌వాడీ భవన నిర్మాణం, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ కృష్ణనాయక్, ఎంపీడీఓ జయలక్ష్మీ, ఐసీడీఎస్ సీడీపీఓ లావణ్యకుమారి, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, నాయకులు నర్రా మోహన్‌రెడ్డి, గార్లపాటి చంద్రశేఖర్, ఆవుల యాదయ్య, బట్టు అయిలేష్, బోయపల్లి వెంకన్నగౌడ్, ఆవుల సుందర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ రోడ్ల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

కట్టంగూర్ : గ్రామీణ రోడ్ల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం కట్టంగూర్ మండలంలోని ముత్యాలమ్మగూడెం నుంచి పిట్టంపల్లి వరకు రూ.10 కోట్లతో నిర్మించే బీటీ రోడ్డుకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల, మాజీ జెడ్పీటీసీలు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, చెవుగోని సాయిలు, కొండ లింగస్వామి, రెడ్డిపల్లి సాగర్, మాజీ సర్పంచ్ సుంకరబోయిన వెంకన్న, నిమ్మనగోటి లింగస్వామి, ఆర్ అండ్‌బీ ఈఈ శ్రీధర్‌రెడ్డి, డీఈ సుధాకర్‌రెడ్డి, ఏఈఈ ఉప్పల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేయాలి

కట్టంగూర్ : కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. కట్టంగూర్ మండలంలోని ఇస్మాయిల్‌పల్లి గ్రామానికి చెందిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు బుధవారం నకిరేకల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే శాలువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలు పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మాద యాదగిరి, మాజీ సర్పంచ్ పులిగిల్ల అంజయ్య, అలుగుబెల్లి శేఖర్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, యనమల నర్సింహ, మేడబోయిన శంకర్, పులిగిల్ల జహంగీర్, పరుశురాములు, నాగరాజు పాల్గొన్నారు.

నల్ల బ్యానర్‌తో నిరసన


నిరసన తెలుపుతున్న నాయకులు

నకిరేకల్ : తెలంగాణ విమోచనం కాదు.. విలీనం కాదు.. ముమ్మాటికి విద్రోహ దినంగా పాటించాలంటూ నకిరేకల్‌లో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో బుధవారం నల్లా బ్యానర్‌తో నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి అంబటి చిరంజీవి, బహుజన మహాసభ జిల్లా కన్వీనర్ చెట్టిపల్లి కాశీరాం, గజ్జి రవి, పుట్ట సత్తయ్య, గద్దపాటి శంకర్, మామిడోసు వెంకటేశ్వర్లు, అంబటి నర్సయ్య, బండాని వెంకన్న, చెరుకు సైదులు, మామిడి ఎల్లయ్య, మర్రి సంతోష, రాణి ఉమా. లింగయ్య, పుష్పజానమ్మ పాల్గొన్నారు.

ఓటరు జాబితాపై బీఎల్‌ఓలకు అవగాహన సదస్సు

మర్రిగూడ : భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం త్వరలో చేపడుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్–2025 కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహించనున్నట్లు చండూరు ఆర్డీఓ వి.శ్రీదేవి తెలిపారు. బుధవారం మర్రిగూడ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బీఎల్‌ఓలతో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. బీఎల్‌ఓలు ఓటర్ లిస్ట్‌లో తప్పులను సరిచేసేందుకు ఇంటింటికీ వెళ్లి సర్వే చేయాలన్నారు. తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, ఎంపీడీఓ జి.చినమునయ్య పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీదేవి

ముగిసిన సాయుధ పోరాట వారోత్సవాలు



గుండ్రాంపల్లిలో జెండా ఎగురవేస్తున్న సైదులుగౌడ్

చిట్యాల: మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో సీపీఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం సీపీఐ జెండాను ఆ పార్టీ జిల్లా సమితి సభ్యుడు బొడిగె సైదులుగౌడ్ ఎగురవేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, గ్రామ సహాయ కార్యదర్శులు కేతరాజు అంజయ్య, సీమ అంజయ్య, జిల్లా లక్ష్మయ్య, బొడిగె బక్కశెట్టి, ఉయ్యాల అంజయ్య పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో..

వెలిమినేడులో సీపీఎం ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పైళ్ల మల్లారెడ్డి స్మారక స్థూపం వద్ద నివాళులర్పించారు. బొంతల చంద్రారెడ్డి, అర్రూరి శ్రీను, నెల్లికంటి నర్సింహ, పంది నరేష్, సుర్కంటి మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత


మునుగోడు: మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

మునుగోడు: ఇటీవల అనారోగ్యలతో మృతి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులను బుధవారం మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పరామర్శించారు. కొంపల్లిలో ఇటీవల మృతి చెందిన దాసరి శ్రీశైలం, చీకటిమామిడి గ్రామానికి చెందిన పగిళ్ల లక్ష్మమ్మ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయా కుటుంబాలకు కొంత ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల కన్వీనర్ మందుల సత్యం, ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

మర్రిగూడ : మండలంలోని వట్టిపల్లి గ్రామంలో తుప్పరి ఏడుకొండలు అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడు. విషయం తెలుసుకున్న మండలంలోని ఇందుర్తి గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ కుంభం శ్రీనివాస్‌రెడ్డి బుధవారం ఏడుకొండలుకు చెరుకు లింగంగౌడ్ ద్వారా రూ.20వేలను అందించారు.

శాలిగౌరారం: మండలంలోని రామగిరిలో కట్లెం వెంకటమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. ఆమె మృతదేహన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మొగుళ్ళ శ్రీనివాస్, నిమ్మల కృష్ణమూర్తి, బండారు శంకర్, లోడంగి మహేశ్, ఆకుల శ్రీను, చిరబోయిన పరమేశ్, వేముల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అవినీతిపై విచారణ జరిపించాలి

నల్లగొండ: జిల్లా గిరిజన సంక్షేమ కార్యాలయంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ డిమాండ్ చేశారు. నల్లగొండలో బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కుర్ర సైదానాయక్, కోరే రమేష్, బుడిగ వెంకటేష్, ముస్కు రవీందర్, మారుపాక కిరణ్, నవదీప్ శంకర్ పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం

చండూరు : బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం చండూరులో తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు, మున్సిపాలిటీ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ప్రధాని నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా బాణసంచా కాల్చి కేక్ కట్ చేశారు. విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. బీజేపీ మున్సిపాలిటీ ఇన్‌చార్జ్ బొడిగ అశోక్‌గౌడ్, కోమటి వీరేశం, మేకల సుదర్శన్‌రెడ్డి, చిలుకూరి అశోక్, జిల్లా కోశాధికారి కాసాల జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లి: బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కేతేపల్లిలో ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు పిట్టల వెంకట్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షురాలు ఎ.అనిత, కూరెళ్ళ వెంకటేశ్వర్లు, టి.నర్సింహాచారి, చెరుకు రోషయ్య, సమ్మెట విజయలక్ష్మి, పద్మ, నూకల సంధ్య తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన వేడుకలను చిట్యాల, సుంకెనపల్లి, నేరడ గ్రామాల్లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జాతీయ జెండాలను బీజేపీ నాయకులు ఎగురవేశారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మైల నర్సింహ, మండల అధ్యక్షుడు పీక వెంకన్న, బీజేవైఎం మండల అధ్యక్షుడు చోన్నెజు సాయికిరణ్, చిట్యాల మున్సిపాలిటీ అధ్యక్షుడు గుండాల నరేష్‌గౌడ్, మండల మాజీ అధ్యక్షుడు పొట్లపల్లి నర్సింహగౌడ్, పున్న విష్ణు, వరికుప్పల నర్సింహ, మైల పరమేష్, మహేష్, వెంకటేష్‌గౌడ్ పాల్గొన్నారు.

మునుగోడు: మునుగోడులో బీజేపీ నాయకులు తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ కార్యాలయం ఎదుట జాతీయ జెండా ఎగురవేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య, భవనం మధుసూదన్‌రెడ్డి, బండారి యాదయ్య, నాతి నర్సింహ, మాధవరెడ్డి, శంకర్, సతీష్ పాల్గొన్నారు.


చండూరు : విశ్వకర్మను సన్మానిస్తున్న నాయకులు


కేతేపల్లి : జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు